వరకట్న వేధింపులతో ఆత్మహత్య

- మండలంలోని ఆలూర్‌లో ఘటన

చేవెళ్ల రూరల్, జనవరి 30 : వరకట్న వేధింపులకు ఓ వివాహిత ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. మంగళవారం చేవెళ్ల ఎస్ఐ బ్రహ్మం తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా రాకంచెర్ల గ్రామానికి చెందిన లలిత కుమార్తె జ్యోతి (23)ని చేవెళ్ల మండల పరిధిలోని ఆలూర్ గ్రామానికి చంద్రయ్య కుమారుడు రాజు (30)కి ఇచ్చి 18 నెలల క్రితం వివాహం చేశారు. వివాహం అయిసప్పటి నుంచి రాజు జ్యోతిని అదనంగా వరకట్నం తీసుకురావాలని వేధింపులకు గురిచేశాడని, వివాహ సమయంలోనే రాజుకు 6 తులాల బంగారం, ద్విచక్ర వాహనం, రూ.5 లక్షల నగదును ఇచ్చారు.. పెండ్లయిన అనంతరం జ్యోతి రాజు వద్ద 4 నెలలే ఉన్నదని, ఆ తరువాత తల్లి లలిత వద్దనే ఉన్నది. మూడు రోజుల క్రితం రాజు తండ్రి చంద్రయ్య, ఇద్దరు పెద్దమనుషుల సమక్షంలో జ్యోతి ఉంటున్న తల్లిగారి ఇంటికి వెళ్లి నచ్చజెప్పి ఆలూర్ గ్రామానికి తీసుకువచ్చారు. ఈనెల 29వ తేదీన తన కూతురు జ్యోతి ఆలూర్ గ్రామంలో ని తన ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసున్నదని పేర్కొన్నారు. మృతురాలు తల్లి లలిత ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన అవసరం

కడ్తాల్, జనవరి 30: కుష్టు వ్యాధి పట్ల ప్రజలు అవగాహన కలిగి ఉండాలని వైద్యాధికారి శ్వేత, ఎంపీటీసీ గోపాల్ అన్నారు. జాతీయ కుష్టు వ్యాధి నిర్మూలన కార్యక్రమంలో భాగంగా, మంగళవారం మండల పరిధిలోని రావిచేడ్ గ్రామంలో స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి వైద్యులు కుష్టు వ్యాధి నిర్మూలనకు సంబంధించిన వాల్‌పోస్టర్లను విడుదల చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ భారతమ్మ, ఆశ వర్కర్లు, ఏఎన్ఎంలు మంజుల, అనిత, పంచాయతీ కార్యదర్శి కృష్ణమాచారి, నాయకులు రాములు, కృష్ణ, సాయి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అహింసా మార్గం స్ఫూర్తిదాయకం



షాద్‌నగర్‌టౌన్ : ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి

- జాతిపిత మహాత్మాగాంధీకి ఘన నివాళి
- నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు

షాద్‌నగర్‌టౌన్, జనవరి30: జాతిపిత మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా షాద్‌నగర్ ఎమ్మెల్యే క్యాంప్ కారాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన గాంధీ చిత్ర పటానికి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. శాంతి, అహింసా మార్గంలో దేశానికి స్వాతంత్ర్యాన్ని సాధించి పెట్టిన మహాత్ముడు గాంధీజీ అని అన్నారు. అహింసా ఉద్యమం యావత్ ప్రపంచానికి స్ఫూర్తిగా నిలిచిందన్నారు. అదేవిధంగా పట్టణంలోని మున్సిపల్ గంజ్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాలేసి కౌన్సిలర్లతో కలిసి మున్సిపల్ చైర్మన్ నరేందర్ నివాళులర్పించారు. కార్యక్రమంలో నాయకులు బాబర్ ఖాజ్, బస్వం, బాల్‌రాజ్, మురళీమోహన్, విజయ్‌కుమార్, శ్రీకాంత్‌రెడ్డి, కృష్ణారెడ్డి, అశోక్ పాల్గొన్నారు. కౌన్సిలర్లు అంతయ్య, సలేంద్రం రాజేశ్వర్, శ్రీనివాస్, నందీశ్వర్, ప్రతాప్‌రెడ్డి, నాయకులు గోపాల్, జూపల్లి శంకర్, శేఖర్, శ్రీశైలం, ఏజాజ్, సుధీర్, ప్రదీప్‌కుమార్, ప్రభాకర్ పాల్గొన్నారు.

గాంధీజీ ఆశయ సాధనకు కృషి చేయాలి

కడ్తాల్ : జాతిపిత మహాత్మాగాంధీ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్‌గుప్తా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో వివిధ పార్టీల ఆధ్వర్యంలో గాంధీజీ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ విగ్రహానికి ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, ఎంపీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు జహంగీర్‌బాబా, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, ఆర్య వైశ్య సంఘం గౌరవాధ్యక్షుడు గంప శ్రీను, నాయకులు భాస్కర్‌రెడ్డి, హన్మానాయక్, లక్ష్మయ్య, రాములుయాదవ్, మల్లయ్య, సత్యంయాదవ్, జహంగీర్‌అలీ, రామచందర్‌నాయక్, రాముగుప్తా, వీరేంద్రగుప్తా, చంద్రయ్య, మోహన్, వెంకటేశ్, సత్యనారాయణ, వీరేశ్, రాజశేఖర్, రఘు, యాద య్య, రాజేశ్, రాజేందర్, ఇమ్రాన్, రవి, మహేశ్ పాల్గొన్నారు.

మహాత్ముడి మార్గం అనుసరణీయం

ఆమనగల్లు : మహాత్ముడి మార్గం అనుసరణీయమని సీఐ జే. వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం పట్టణంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు వీరబొమ్మ రామ్మోహన్ ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సీఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐ బలరానాయక్‌లు విచ్చేసి గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఐ మాట్లాడుతూ తరాలు.. యుగాలు గడిచినా జాతిపిత మహాత్మాగాంధీ జీవనం ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు. అనంతరం ఆర్యవైశ్య సంఘం నాయకులు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఉప అధ్యక్షుడు పాపిశెట్టి రాము, ఆర్యవైశ్య సంఘం నాయకులు కండె సాయి, చంద్రశేఖర్, యాదయ్య, రాజు, శ్రీనివాస్, నర్సింహ, మల్లేశ్, శ్రీను, పురేందర్, సురేశ్, సుధాకర్, రమేశ్, యాదగిరి, విష్ణువర్ధన్, వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యం

- బీఆర్ఎస్ హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించండి
- ప్రతి కార్యకరకూ అండగా ఉంటా
- కార్యకర్తల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే అంజయ్యయాదవ్

షాద్‌నగర్, జనవరి 30 : ప్రజా సంక్షేమమే లక్ష్యంగా మాజీ సీఎం కేసీఆర్ పని చేశారనే విషయాన్ని ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్యయాదవ్ బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, నాయకులకు సూచించారు. కొందుర్గు మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కరోనా వ్యాధి రాష్ట్రంలో తాండవించి రాష్ట్ర ఆదాయం గణనీయంగా పడిపోయినా, ప్రజాసంక్షేమాన్ని మాజీ సీఎం కేసీఆర్ విస్మరించలేదని, అప్పటి సంక్షేమ పథకాల ప్రయోజనాలను గ్రామీణ ప్రాంతాల్లో గడపగడపకూ తెలపాలన్నారు. మిషన్‌భగీరథ పథకం ద్వారా ప్రతి ఇంటికీ మంచినీళ్లు అందుతున్నాయన్నారు. మిషన్ కాకతీయ ద్వారా చెరువులను బాగు చేసి భూగర్భజలాలను పెంచిన ఘనత, రైతు బంధు ద్వారా రైతులను ఆదుకున్న గొప్ప తనం కేసీఆర్‌కే దక్కిందని చెప్పారు. కల్యాణలక్ష్మి, దళితబంధు, బీసీ బంధు, రైతుబీమా, రైతులకు ఉచిత కరెంట్ వంటి ఎన్నో సంక్షేమ పథకాలు పేద ప్రజలను బాగు చేశాయని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజలకు లాభం చేకూరుస్తే మంచిదని సూచించారు. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు వేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలని పేర్కొన్నారు. అదే విధంగా మండలానికి చెందిన పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల పథకాలను ప్రభుత్వం నీరుగార్చేందుకు ప్రయత్నిస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు రాజేశ్ పటేల్, శ్రీధర్‌రెడ్డి, మన్నె నారాయణ, రామచంద్రయ్య, నారాయణరెడ్డి, రెడ్డి నర్సింహులు, ఆకుల ఇస్తారమ్మ మానయ్య, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు

లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేస్తున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

- ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి
- మండలంలో 90 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ

ఆమనగల్లు, జనవరి 30: అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలను అందజేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. మాడ్గుల మండల కేంద్రంలో మంగళవారం కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మండల పరిధిలోని 90 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం పాత బ్రాహ్మణపల్లి గ్రామంలో వైకుంఠధామం, కొత్త బ్రాహ్మణపల్లిలో గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అదేవిధంగా అర్కపల్లి గ్రామంలోని బిక్కన్‌సాబ్ దర్గాలో ప్రార్థనలు చేశారు. నల్లవారిపల్లి గ్రామానికి చెందిన తానయ్యగౌడ్ చనిపోయిన విషయం తెలుసుకొని మృతుడి స్వగృహానికి వెళ్లి తానయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి రూ. 5వేలు అందజేశాడు. ఆయన వెంట ఎంపీపీ పద్మారెడ్డి, జడ్పీటీసీ ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, సర్పంచ్‌లు యాచారం వెంకటేశ్వర్లు, ఏర్పుల జంగయ్య, లక్ష్మయ్య పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

కడ్తాల్, జనవరి 30 : ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని పీఆర్టీయూ టీఎస్ జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్‌యాదవ్ అన్నారు. మండల పరిధిలోని ఏక్వాయిపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో జీహెచ్ఎంగా విధులు నిర్వహిస్తున్న అరుణ బదిలీపై, కడ్తాల్ గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలకు వెళ్లింది. ఈ మేరకు మంగళవారం పాఠశాలలో నిర్వహించిన అరుణ వీడ్కోలు సమావేశానికి ముఖ్యఅతిథిగా గోవర్ధన్‌యాదవ్ పాల్గొని మాట్లాడారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం చర్చలు జరుపుతున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే ఉపాధ్యాయులకు పదోన్నతి కల్పించి బదిలీలు చేపట్టాలన్నారు. అనంతరం హెచ్ఎంను పీఆర్టీయూ నాయకులతోపాటు ఉపాధ్యాయ బృందం సన్మానించింది. కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసులు, పీఆర్టీయూ మండలాధ్యక్షుడు రాధాకృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి పద్మావతమ్మ, కిశోర్, రవీందర్‌రెడ్డి, తిరుపతిరెడ్డి, ధనుంజయ్యగౌడ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతాం

కడ్తాల్, జనవరి 30: అభివృద్ధిలో కడ్తాల్ మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దడమే ధ్యేయంగా పనిచేస్తున్నట్లు జడ్పీటీసీ దశరథ్ నాయక్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఏక్వాయిపల్లి గ్రామంలో జడ్పీ నిధులు రూ.2లక్షలతో చేపట్టిన ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణ పనులను వైస్ ఎంపీపీ బావండ్లపల్లి ఆనంద్‌తో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలోనే గ్రామాలు, తండాలు అభివృద్ధి సాధించాయని తెలిపారు. గత ఐదేండ్ల పాలనలో రూ.వేల కోట్లతో గ్రామాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచినట్లు పేర్కొన్నారు. అనంతరం గ్రామంలో సోమవారం మృతి చెందిన బత్తోజీ భిక్షపతి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించి, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్టు తరుపున రూ.5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సుగుణ, ఎంపీటీసీ ఉమావతి, ఉప సర్పంచ్ ముత్యాలు, నాయకులు వీరయ్య, సాయిలు, భిక్షపతి, చోటే, నాయకులు పాల్గొన్నారు.

పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

సమావేశానికి హాజరైన ఆయా పాఠశాలలకు చెందిన పదో తరగతి విద్యార్థులు

షాబాద్, జనవరి 30: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించాలని ఎంఈవో శంకర్‌రాథోడ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పీఆర్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో పదో తరగతి విద్యార్థులకు పరీక్షలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్షలు అనగానే విద్యార్థులు భయపడవద్దని, ఒత్తిడిని జయిస్తే మంచి ఫలితాలు సాధించే అవకాశం ఉంటుందని వివరించారు. ఎలాంటి భయం లేకుండా ధైర్యంగా పరీక్షలకు సిద్ధం కావాలని సూచించారు. ప్రతి రోజూ ఉదయం, సాయంత్రం వేళల్లో అన్ని పాఠశాలల్లో గంటపాటు విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించి, సబ్జెక్టుల వారీగా సలహాలు, సూచనలు అందిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో ఆయా పాఠశాలల జీహెచ్ఎంలు లక్ష్మణ్, గోవింద్, వసంత, యామిని, రాజపాల్‌సింగ్, బసప్ప, అంజయ్య, వసంత, కృష్ణకుమారి, పీఆర్‌టీయూ మండల అధ్యక్ష, కార్యదర్శులు సుదర్శన్, కృష్ణ, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

సర్పంచ్ సోనతో కలిసి ప్రారంభిస్తున్న జడ్పీటీసీ నేనావత్ అనురాధ

ఆమనగల్లు, జనవరి30 : బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే గ్రామాల అభివృద్ధి జరిగిందని మండల జడ్పీటీసీ నేనావత్ అనురాధ అన్నారు. మండల పరిధిలోని రాంనూంతల గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ. 20 లక్షలతో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని సర్పంచ్ సోనతో కలిసి మంగళవారం జడ్పీటీసీ నేనావత్ అనురాధ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మాజీ సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టి, అధిక నిధులు కేటాయించి అభివృద్ధి చేశారన్నారు. కార్యక్రమంలో కడ్తాల్ జడ్పీటీసీ జర్పుల దశరథ్‌నాయక్, డీసీసీబీ డైరెక్టర్ వెంకటేశ్, ఎంపీటీసీ సరిత, సర్పంచ్ లక్ష్మణ్, ఎంపీడీవో ఫారుక్‌హుస్సేన్, బీఆర్ఎస్ ఆమనగల్లు మున్సిపల్ అధ్యక్షుడు నేనావత్ పత్యానాయక్, నాయకులు శ్రీనునాయక్, పంతునాయక్, రమేశ్‌నాయక్ పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

మంచాల, జనవరి 30: ఫిబ్రవరి 16న నిర్వహించనున్న గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి అన్నారు. మంగళవారం మంచాల మండలం జాపాల గ్రామంలో భారత్‌బంద్‌కు సంబంధించిన కర పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రైతాంగ, కార్మిక వర్గ సమస్యలను పరిష్కరించలేదని అన్నారు. అధికారంలోకి వచ్చిననాటి నుంచే కనీవినీ ఎరుగని రీతిలో ధరలు పెరిగాయని చెప్పారు. మోదీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను నిరసిస్తూ ఇంటింటికీ తిరుగుతూ ప్రచారాన్ని నిర్వహించనున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు పి.యాదయ్య, కృష్ణ, జంగయ్య, శ్యాంసుందర్, శేఖర్‌రెడ్డి, జగన్, జంగయ్య, పాపిరెడ్డి, భాస్కర్‌గౌడ్, రజాక్‌పాషా పాల్గొన్నారు.

'మార్షల్ ఆర్ట్స్'లో సత్తాచాటిన విద్యార్థులు

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 30 : సరూర్‌నగర్ ఇండోర్ స్టేడియంలో జరిగిన సెకండ్ ఇంటర్నేషనల్ ఓపెన్ మార్షల్ ఆర్ట్స్, ఓపెన్ చాంపియన్‌షిప్ 2023-2024లో అబ్దుల్లాపూర్‌మెట్ మండలం జాఫర్‌గూడలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు సత్తాచాటారు. కటాస్ వ్యక్తిగత విభాగంలో జరిగిన పోటీల్లో 10 మంది విద్యార్థులు పాల్గొని 10 పతకాలను సాధించారు. ఇందులో మూడు గోల్డ్ మెడల్స్, ఆరు సిల్వర్, ఒక బ్రాంజ్ మెడల్స్‌ను సొంతం చేసుకున్నారు. ఈ సందర్భంగా విజేతలను స్కూల్ చైర్‌పర్సన్, మాజీ ఆర్‌టీఐ కమిషన్ చైర్మన్ విజయనిర్మల, కార్యదర్శి కృష్ణారావు, సీఈవో అఖిల మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా ఉద్దవ్‌బాలాజీ, తన్విశ్రీ, జతిక్‌రెడ్డి, నిషాంత్‌రెడ్డి, సాత్విక్, ఆశీశ్‌రెడ్డి, అభినవ్‌రెడ్డి, ధనూశ్, నీరజ్‌రెడ్డి, రేవంత్‌రెడ్డిలను అభినందించారు. కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

జీపీ భవనం ప్రారంభం

మంచాల, జనవరి 30 : మండలంలోని ఆంబోత్‌తండాలో రూ. 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని మంగళవారం ఎంపీపీ నర్మద, వార్డు సభ్యులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. అభివృద్ధి పనుల్లో రాజకీయాలకతీతంగా పాల్గొనాలన్నారు. ప్రజల సంక్షేమమే ధ్యేయమన్నారు. అభివృద్ధే ధ్యేయంగా పని చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ రఘూనాయక్, పంచాయతీ రాజ్ డీఈ అబ్బాస్, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

క్యాలెండర్ ఆవిష్కరణ

ఆమనగల్లు, జనవరి 30 : తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 సంఘం నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆమనగల్లు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ అనసూయ మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా కోశాధికారి కృష్ణయ్య, జాయింట్ సెక్రటరీ వి. పర్వతాలు, సభ్యులు జైపాల్, నాగమణి, వెంకటయ్య, పి. అలివేలు పాల్గొన్నారు.

అభివృద్ధిలో భాగస్వాములవ్వాలి

బండలేమూరులో నూతన గ్రామపంచాయతీ భవనం పనులను ప్రారంభిస్తున్న మల్‌రెడ్డి

- ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

మంచాల, జనవరి 30: గ్రామాల అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మంగళవారం మంచాల మండలం లింగంపల్లి, బండలేమూరు, అజ్జినాతండా గ్రామాల్లో రూ. 78లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మండలంలో ఉన్న గ్రామాల అభివృద్ధి కోసం అధిక నిధులు కేటాయించి అభివృద్ధికి బాటలు వేయనున్నట్లు చెప్పారు. ముఖ్యంగా మారుమూల గ్రామమైన బండలేమూరు గ్రామ అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించి సమస్యలను పరిష్కరించనున్నట్లు చెప్పారు. లింగంపల్లిలో రూ. 20లక్షలతో సీసీరోడ్డు, రూ. 9లక్షలతో భూగర్భడ్రైనేజీ, బండలేమూరులో రూ. 15లక్షలతో కమ్యూనిటీహాల్ భవనం, రూ.14లక్షలతో సీసీరోడ్డుతో పాటు పలు అభివృద్ధి పనులు, బండలేమూరులో రూ. 20లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవనం పనులను ప్రారంభించారు. అంతకుముందుగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి గ్రామాల్లో ఉన్న మహిళలను సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నర్మద, జడ్పీటీసీ మర్రి నిత్య, సర్పంచ్‌లు పెరిక వినోద, మంగ, కొంగర విష్ణువర్ధన్‌రెడ్డి, ఎంపీటీసీలు జయానందం, మధుసూదన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు వాజీద్, సహకార సంఘం డైరెక్టర్లు హనుమంతురెడ్డి, జెనిగ వెంకటేశ్‌తో పాటు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సభలతో సమస్యల పరిష్కారం

కడ్తాల్, జనవరి 30: సమస్యల పరిష్కారానికే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు జడ్పీటీసీ దశరథ్‌నాయక్, వైస్ ఎంపీపీ ఆనంద్, సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో వారు మాట్లాడారు. ఉప సర్పంచ్, పాలకమండలి సభ్యులు సమష్టిగా పనిచేసి గ్రామాన్ని అభివృద్ధి పథం లో నడిపించామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామకృష్ణ, వార్డు సభ్యులు గణేశ్‌గౌడ్, మహేశ్, మల్లయ్య, భిక్షపతి, కోఆప్షన్ సభ్యుడు భాస్కర్‌రెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటేశ్, నాయకులు వేణుగోపాల్, వెంకటేశ్, లాయక్‌అలీ, రామచంద్రయ్య, అంజి, రమేశ్, రాజేందర్ పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

పెద్దఅంబర్‌పేట, జనవరి 30: పల్లవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మున్సిపాలిటీ పరిధి తట్టిఅన్నారంలోని కట్టమైసమ్మ ఆలయం వద్ద మంగళవారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. 350 మంది వైద్య శిబిరంలో పరీక్షలు చేయించుకున్నారని ఫౌండేషన్ చైర్మన్ మల్క కొమరయ్య తెలిపారు. కార్యక్రమంలో పల్లవి కాలేజీ ఏవో అంబాల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

దరఖాస్తులను సమగ్రంగా విచారించాలి

- ఆర్డీవో అనంతరెడ్డి

హాజరైన బీఎల్‌వోలు, సూపర్ వైజర్లు

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 30 : ఓటరు నమోదు ప్రత్యేక శిబిరాల్లో తీసుకున్న దరఖాస్తు ఫారాలను సమగ్రంగా విచారించాలని ఇబ్రహీంపట్నం ఆర్డీవో అనంతరెడ్డి అన్నారు. మంగళవారం అబ్దుల్లాపూర్‌మెట్ తహసీల్దార్ కార్యాలయంలో బీఎల్‌వోలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ నెల 20, 21 తేదీల్లో నిర్వహించిన ఓటరు నమోదు ప్రత్యేక శిబిరాల్లో స్వీకరించిన దరఖాస్తు ఫారాలను సమగ్రంగా విచారించి నివేదిక ఇవ్వాలని సూచించారు. ఓటు హక్కు ఒకే చోట ఉండాలన్నారు. ఫారం-6కు 97, ఫారం-7కు 80, ఫారం-8కు 158 మొత్తం 335 దరఖాస్తు ఫారాలు వచ్చాయని తెలిపారు. కార్యక్రమంలో తహసీల్దార్ రవీందర్‌దత్తు, డిప్యూటీ తహసీల్దార్ రామకృష్ణ, ఆర్ ఐలు భిక్షపతి, నిజాముద్దీన్, సీనియర్ అస్టెంట్ మాధవి, సిబ్బంది, బీఎల్‌వోలు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తుర్కయంజాల్, జనవరి 30 : విద్యుత్తు వైర్ల సాధారణ మరమ్మతుల కారణంగా తుర్కయంజాల్ సబ్‌స్టేషన్ పరిధిలోని కమ్మగూడ, రాగన్నగూడ, తుర్కయంజాల్.. అదేవిధంగా మన్నెగూడ ఫీడర్ పరిధిలో బుధవారం ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు విద్యుత్తు సరఫరాను నిలిపివేస్తున్నట్లు తుర్కయంజాల్ విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఇంజాపూర్ సబ్‌స్టేషన్‌లో నిర్వహణ పనుల కారణంగా ఇంజాపూర్ పరిధిలోని ఆపిల్ ఎవెన్యూ, ఇందిరమ్మకాలనీల్లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు.

ఆమనగల్లు : బుధవారం ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1.30 వరకు ఆమనగల్లు సబ్‌స్టేషన్‌లో మరమత్తులు,11 కేవీ పోలేపల్లి ఫీడర్, 33 కేవీ పోలేపల్లి ఫీడర్ లైన్లలో ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించనున్న నేపథ్యంలో విద్యుత్తు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఏఈ సీతారాం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణం, జంగారెడ్డిపల్లి, ముర్తూజపల్లి, సింగంపల్లి, చెన్నంపల్లి, పోలేపల్లి వినియోగ టదారులు సహకరించాలని కోరారు.

కుష్టువ్యాధి రహిత సమాజ స్థాపనకు కృషి చేయాలి

ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో ప్రతిజ్ఞ చేస్తున్న వైద్యులు, సిబ్బంది

అబ్దుల్లాపూర్‌మెట్, జనవరి 30 : కుష్ట వ్యాధి రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అబ్దుల్లాపూర్‌మెట్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి సత్యప్రకాశ్ అన్నారు. ప్రాథమిక ఆరోగ్